TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

www.telanganacapitalnews.com

TELANGANA CAPITAL NEWS

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక: 39 | ఆదివారం, మే 19, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4



2లో...

## టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు
- 90.18శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు,
- 75.85శాతం బాలికల ఉత్తీర్ణత
- ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు

హైదరాబాద్, : టీఎస్ఎప్‌సెట్ ఫలితా లు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధిం చిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరి ంగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్.



## చిప్ప చేతపట్టుకున్న పాకిస్థాన్

- బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు: ప్రధాని మోడీ
- అప్పుడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు
- అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం
- అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు
- అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం
- పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం
- అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ


2లో...

## కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్...



2లో...

### బిజెపి ఎంపి అభ్యర్థి తమిళసై విమర్శలు





### ఆప్ ఎంపి స్వాతిమాలివాల్ కేసు

## కేజ్రీవాల్ పిఎస్ బిభవ్ కుమార్ అరెస్ట్

న్యూఢిల్లీ,మే18:


ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకున్నారు. తనపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేశారని స్వాతి మాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసులో ఢిల్లీ పోలీసులు బిభవ్ కుమా ర్‌ను శనివారం అరెస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై బెయిల్ మీద బయటకు వచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలిసేందుకు స్వాతి మాలివాల్ ఇంటికెళ్లారు. ఆ సమయంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహా యకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని ఆరోపణలు చేశారు. కుర్చీలో కూర్చొన్న తనపై బిభవ్ కుమార్ విచక్షణరహితంగా దాడి చేశారని, కాలితో తన్నారని ఆరోపించారు. ఆ తర్వాత బిభవ్ కుమా ర్‌పై పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు.

## కేబినెట్ భేటీ వాయిదా..

- ఎన్నికల సంఘం నుంచి రాని అనుమతి...
- ఎన్నికల కోడ్ అమల్లో కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి కోరిన ప్రభుత్వం
- రాత్రి ఏడు గంటల వరకు ఈసీ నుంచి లేని స్పందన
- రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్న మంత్రులు, అధికారులు
- ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీ వాయిదా



2లో...



2లో...

## మేడిగడ్డ రిపేర్లలో.. ఆలస్యంగా నిర్ణయం..?

### వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా..!

హైదరాబాద్,మే18 : ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయ డానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకా లంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్అండ్‌టీ సంస్థ ప్రారంభించింది.

### ఆరు నెలల్లో పీవోకే

## విలీనం..: యోగి



**దిల్లీ, మే, 18 :**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) మరో కొన్ని నెలల్లో భారత్‌లో విలీనమవుతుందని ఉత్తరప్రదేశ్ ము ఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అయితే, నరేంద్ర మోదీ ప్రధానిగా ఉంటేనే అది సాధ్యమ వుతుందని పేర్కొన్నారు. శనివారం పాల్ఘర్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగి ప్రసం గించారు. ''గత పదేళ్లల్లో నవభారత నిర్మా ణాన్ని చూశాం. సరిహద్దులో భద్రత కట్టుదిట్టంచేశాం. ఉగ్రవా దాన్ని అరికట్టాం. మూడేళ్లుగా పాకిస్థాన్‌లో అనేకమంది ఉగ్రవాదులు హతమ య్యారు. దానివెనక భారత ఏజెన్సీల హస్తం ఉన్నట్లు ఆంగ్ల పత్రిక కథనాలు పేర్కొం టున్నాయి. మన ప్రజలను చంపినవారిని మనం పూజించలేం కదా. తగిన బుద్ధి చెబుతాం. పీవోకేను ఆక్రమించుకునేందుకు పాకిస్థాన్ తీవ్రంగా యత్నిస్తోంది. కానీ,అలా జరగదు. మరో ఆరు నెలల్లో అది పూర్తిగా భార త్‌లో విలీనమవుతుంది. కానీ.. మూడోసారి కూడా మోదీయే ప్రధానిగా బాధ్యత వహిస్తేనే అది జరుగుతుంది'' అని యోగి పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలు ఆకలితో ప్రాణాలు కోల్పోయారని యోగి ఆరోపించారు. ''కానీ, మోదీ పాలనలో ఆ సమస్య లేదు. కేంద్ర ప్రభుత్వం 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందిస్తోంది. భారత్ పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మనం ప్రతిఒక్కరి మనోభావాలను గౌరవించాలి.

## అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

### సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం



2లో...

హైదరాబాద్/విజయవాడ,మే18 :

తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతా వరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది.

ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్ గడ్ నుంచిద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్‌ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు,తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్య సాయి జిల్లా,అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి....

### సుచిత్ర పరిధిలో

## భూ వివాదం

- మంత్రి మరో 15మంది మధ్య తగవు
- భూమి తమదంటే తమదని వాదులాట
- కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది
- ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం
- మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో...



## రాకేశ్ రెడ్డి మంచి ప్రజాసేవకుడు

### ఎమ్మెల్సీగా గెలిపించాలని కెటిఆర్ వినతి

హైదరాబాద్,మే18 : ఈరోజు తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు. అద్భుతమైన వాగ్దాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత..!

- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ..?

హైదరాబాద్,మే18 : అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిజ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



# చిప్ప చేతపట్టుకున్న పాకిస్థాన్ : ప్రధాని మోడీ



మొదటి పేజీ తరువాయి

అంబాల(హర్యానా): ప్రధాని నరేంద్ర మోడీ హర్యానాలోని అంబాలలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటేశత్రు దేశాలు మన దేశాన్ని ఛాలెంజ్ చేయలేవని అన్నారు. 70 ఏళ్లుగామన దేశాన్ని శత్రు దేశం బాంబులతో చికాకు పరుస్తూ వచ్చిందన్నారు. "పాకిస్థాన్ 70 ఏళ్లుగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది. కానీ నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది'. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీలు కోరుతోంది" అన్నారు. "దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు వణికిపోతాయి" అని కూడా ఆయన అన్నారు. "దేశంలో లోక్ సభ ఎన్నికలకు ఇంకా కేవలం రెండు వారాల సమయమే ఉంది. జూన్4న ఓట్ల లెక్కింపు జరుగనున్నది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది. జూన్ 4కు ఇంకా కేవలం 17 రోజులే ఉన్నాయి. కాంగ్రెస్ దాని ఇండీ అలయెన్స్ పార్టీలు పూర్తిగా దెబ్బతిన్నాయి" అన్నారు. నరనరాల్లో దేశభక్తి ఉన్న రాష్ట్రం హర్యానా అని ఆయన తన ప్రసంగంలో కీర్తించారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వంఅనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లుఆందోళనతో ఉండేవారనీ,ఈరోజుపదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం,నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు.

# కేబినెట్ భేటీ వాయిదా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, మే,18 : తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాలేదు. దీంతో కేబినెట్ సమావేశం వాయిదా పడింది. శనివారం సాయంత్రం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని మంత్రివర్గం భావించింది. ఇందుకు సంబంధించి అజెండాను కూడా సిద్ధం చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఈసీ అనుమతి కోరింది. కానీ అనుమతి రాకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లిపోయారు.


ఈసీ నుంచి అనుమతి వచ్చాక కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం లోగా ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి అనుమతి కోరాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈసీ నుంచి ఏ క్షణమైనా అనుమతి రావొచ్చునని మధ్యాహ్నం నుంచి మంత్రులు, అధికారులు సచివాలయంలోనే వేచి ఉన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినెట్ భేటీకి హాజరయ్యేందుకు కార్యాలయాలకు చేరుకున్నారు.



కానీ రాత్రి ఏడు గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినెట్ భేటీ జరగలేదు.

# మేడిగడ్డ రిపేర్లలో.. ఆలస్యంగా నిర్ణయం..?



మొదటి పేజీ తరువాయి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ పక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించింది.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత..!

మొదటి పేజీ తరువాయి

ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. ‌రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల పక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల



మొదటి పేజీ తరువాయి

కాగా,ఈ పరీక్షకు అగ్రికల్చర్,ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఎపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు. టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య - శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష - కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలోటాప్‌టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి - విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఎపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు.

# కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్..

మొదటి పేజీ తరువాయి

చెన్నై, : రాష్ట్రంలో దశాబ్దాలుటా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. ఏపార్టీ అయినా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగకూడదని హితవు పలికారు.

శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావేరి డెల్టా జిల్లాలకు 2.5 టీఎంసీల కావేరి జలాలు విడుదల చేయాలని కావేరి నిర్వాహక మండలి కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇండియా కూటమిలోనే డీఎంకే, కాంగ్రెస్ పార్టీలున్నాయని, అలాంటప్పుడు

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి స్టాలిన్ కావేరి జలాల



కోసం ఎందుకు ఒత్తిడి చేయలేకపోతున్నారో తనకు అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాపారా లు జోరుగా జరుగుతున్నా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు.

# సుచిత్ర పరిధిలో
# భూ వివాదం



మొదటి పేజీ తరువాయి

**మేడ్చల్,మే18:** మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించా రు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధి లోని సర్వే నెంబర్ 82లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వా దిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు ది గారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతం లో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువ ర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతు న్నారని ఆ15 మంది వ్యక్తులు చెబుతున్నారు.

ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధి లోని సర్వేనెంబర్ 82లో నెలకొన్న భూ వివా దంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్ర హం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమ ంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు,ఫెన్సింగ్‌లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెల కొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసు లతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు.

# అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్/విజయవాడ,మే18 :**

ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమిటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నా యి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్,



భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి.

రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమిటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## సంపాదకీయం

ఆదివారం, మే 19, 2024

# మారణహోమానికి ఫుల్‌స్టాప్ ఎప్పుడు.....

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య మొదలైన యుద్ధం 223 రోజులకు చేరింది. ఈ ఏడున్నర నెలల మారణహోమాన్ని ఆపేందుకు ఈజిప్టు, ఖతార్ ప్రతినిధుల మధ్యవర్తిత్వంలో ఈజిప్టు రాజధాని కైరోలో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందానికి పాలస్తీనా ఉగ్రవాద సంస్థ.. హమాస్ సమ్మతి తెలపడంతో ఇక యుద్ధం ముగిసి, శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. కానీ, అంతలోనే చర్చల నియమాలకు నీళ్లొదిలిన హమాస్, కీరమ్ షెలోమ్ సరిహద్దు క్రాసింగ్‌పై క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులు బలికావడం, తామే ఈ దాడి చేశామని హమాస్ ప్రకటించుకోవటంతో ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ‘ ఇక.. ఏ దేశం అండగా నిలిచినా, నిలవకున్నా..ఏ అంతర్జాతీయ సంస్థ మమ్మల్ని వెలివేసినా మా దేశాన్ని మేమే రక్షించుకోకుండా ఎవరూ ఆపలేరు’ అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ భీకర ప్రకటన చేశారు. దానికి కొనసాగింపుగా, గాజాకు ఆహారం, ఇతర మానవతా సాయం అందించే ఏకైక మార్గాన్ని మూసివేయాలని ఆయన ఆదేశించారు. మంగళవారం తెల్లవారుజాము సమయానికి ఇజ్రాయెల్ వాయుసేన భీకర దాడికి దిగి, రఫా–ఈజిప్టు సరిహద్దుకు ఆనుకుని ఉన్న పాలస్తీనా వైపు ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో మృతిచెందిన వారి సంఖ్య 34,736కి చేరిందని, మరో 78 వేల మంది గాయాల పాలయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.తమ దేశంపై జరిగిన దాడికి తాము దీటుగా స్పందించామని, బాధిత దేశంగా ఉన్నప్పటికీ తాము ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తిత్వాన్ని హుందాగా తాము అంగీకరించి చర్చలకు సిద్ధపడ్డామని, కానీ, హమాస్ మాటతప్పి తమమీద తాజాగా దాడిచేయటంతో చర్చల మీద తమకున్న ఆశలు ఆవిరయ్యాయని నెతన్యాహూ ప్రకటించారు. ఇంకా శాంతి, సంయమనం అంటూ గాజా నుంచి తాము వెనక్కి వస్తే, హమాస్ దళాలకు తిరిగి పుంజుకునేందుకు తగిన సమయం దొరుకుతుందని, దీంతో వారుఅనతి కాలంలో మళ్లీ సాయుధ, మిలిటరీ సంపత్తిని పెంపొందించుకుని, తమపై దాడికి దిగుతారనేది నెతన్యాహూ వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే రఫాపై దాడికి ఇజ్రాయెల్ మంత్రివర్గం ఏకగ్రీవ ఆమోదం తెలపడంతో.. ఇజ్రాయెల్ సేనలు రఫా దిశగా సాగిపోతున్నాయి. ఇప్పటికే గాజాస్ట్రిప్ వైపున ఉన్న రఫా సరిహద్దులను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ సేనలు, హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులకు రెడీ కావటంతో రఫాలో తలదాచుకుంటున్న లక్షల మంది శరణార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇజ్రాయెల్ సేనలు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయిస్తూ, భీకర దాడికి సిద్ధం కావటం యావత్ ప్రపంచాన్ని కలవరపరుస్తోంది. శాంతి చర్చల కోసం నెలల తరబడి జరిగిన ప్రయత్నాలన్నీ తాజా పరిణామాలతో వృధాగా మారాయి.మరోవైపు రఫాపై ఇజ్రాయెల్ దాడులకు సిద్ధం కావటంతో ఐక్యరాజ్య సమితి తలపట్టుకుంటోంది. యుద్ధం కారణంగా శరణార్థులుగా మారిన వారికోసం ఐక్యరాజ్యసమితి సేకరిస్తున్న ఆహారం, ఔషధాలు వంటవన్నీ రఫాలోని గోదాముల్లో నిల్వ చేశారు.గాజా నగరాన్ని నేలమట్టం చేసిన ఇజ్రాయెల్, రాబోయే రోజుల్లో రఫా నగరాన్నీ సర్వనాశనం చేయకుండా ఊరుకోదని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోందిచర్చలకు హమాస్ దిగిరావటానికి ఇదీ ఒక ప్రధాన కారణంగా ఉంది. మరోవైపు హమాస్ సాయుధులు జనంలో కలసిపోవటంతో వారిని పట్టుకోవటం ఇజ్రాయెల్‌కు తలకు మించిన భారంగా మారుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో కైరోలో నిలిచిపోయిన శాంతి చర్చల పునరుద్ధరణకు చర్చల మధ్యవర్తిగా ఉన్న ఖతార్‌తో చర్చించేందుకు అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ డైరెక్టర్ బిల్ బర్న్స్ బయలుదేరినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను సైతం చర్చలకు సిద్ధమేనని హమాస్ కూడా అంగీకరించిందని, ఈ మేరకు ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తులకు హమాస్ సందేశాన్ని కూడా పంపినట్లుగా కూడా తెలుస్తోంది. ఇజ్రాయెల్ సైతం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించినా, దాడులు ఆపబోమని తెగేసి చెప్పటమే గాక రఫా నగరం నుంచి పాలస్తీనియన్లు తక్షణం వెళ్లిపోవాలని విమానాల ద్వారా కరపత్రాలను వదిలిపెట్టటంతో ఈ చర్చలు ముందుకు సాగవనే భయాలు పెరిగిపోతున్నాయి ఇజ్రాయెల్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఇప్పటివరకు ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా అండగా నిలిచిన అమెరికా పరిస్థితిలో కుడితిలో పడిన ఎలుకలా మారింది. ఇజ్రాయెల్ కనుక రఫా నగరంలో మారణహోమం సృష్టిస్తే, ఇజ్రాయెల్ మిత్రుడిగా తానూ నిందమోయాల్సి వస్తుందనే భయం ఆ దేశ పాలకుల్లో పెరుగుతోంది. అందుకే తరచూ ఇజ్రాయెల్‌ను హెచ్చరిస్తూ, కొన్ని ఆంక్షలు విధిస్తూ నెతన్యాహూ దూకుడును నియంత్రించేందుకు వైట్‌హౌస్ పెద్దలు నానా తిప్పలు పడుతున్నారు.

# ఎంసెట్ ఫలితాల్లో బీసీ గురుకులాలు ముందంజ

## - హర్షం వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ హుస్నాబాద్ (సిద్దిపేట):** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ 2024 ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలేహా బీసీ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయఢంకా మోగించటంపట్ల మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు పట్ల శనివారం రాష్ట్ర బీసీ సంక్షమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ విభాగంలో స్ఫూర్తి 369వ ర్యాంక్ సాధించింది. ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ పరీక్షలో అగ్రికల్చర్ విభాగంలో అత్యధిక మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో మొత్తం 145 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 114 మంది అరత సాధించారు. స్ఫూర్తి 369 ర్యాంక్ సాధించి బీసీ గురుకుల బాలికల ప్రతిభను నిరూపించింది. ఐదువేల లోపు ర్యాంక్‌లు 12 మంది, పదివేల లోపు ర్యాంక్ లు 29 మంది బాలికలు సాధించారు. బి. నాగలక్ష్మి (2021), ఎ. శిరిష (2547), బి.అనుష(3181), దివ్య(3224), బి. హర్షిత(3228), జి. మోనిక(3685), ఎ. ప్రవల్లిక(4170) ఎ. రమ్య(4480) సాత్విక(4732), రిషిత(4786), నిఖిత(4861) ఐదువేల లోపు ర్యాంక్ లు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో 25 మంది బాలురు పరీక్ష రాయగా వారిలో నలుగురు బాలురు జి. క్రాంతి కుమార్ (3735) ర్యాంక్ సాధించారు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో 276 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో ఇద్దరు పదివేల లోపు ర్యాంక్ సాధించారు. 191 మంది అర్హత సాధించారు. 135 మంది బాలురు పరీక్ష రాయగా వారిలో 5 మంది బాలురు పదివేల లోపు ర్యాంక్ లు సాధించారు. 107 మంది క్వాలిఫై అయ్యారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు మరిన్ని ర్యాంక్ లు సాధించేలా ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించాలని, విద్యార్థులు మరింత కష్టపడి మంచి ర్యాంక్ లు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇప్పటికే గ్రీన్ చానెల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లించే విధంగా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.. బీసీ గురుకుల పాఠశాలలకు, హాస్టల్ లకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఇప్పటికే క్యాబినెట్ అందించిందన్నారు. బీసీ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారు మరిన్ని ర్యాంకులు సాధించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో గురుకులాలు పనిచేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. 369ర్యాంక్ లు సాధించిన స్ఫూర్తిని, ఇతర విద్యార్థులను, బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

# ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయడంపై రైతుల హర్షం

## - జిల్లా అధికారులకు నేరెళ్ల అన్నదాతల కృతజ్ఞతలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తంగళ్లపల్లి:** తమ గ్రామంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించి ఖాతాల్లో డబ్బులు వేయించిన జిల్లా అధికారులకు నేరెళ్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు వేగంగా పూర్తి చేయడంపై హర్షం వారు వ్యక్తం చేశారు. శనివారం తంగళ్లపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల, బస్వాపూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అలాగే పలు రైస్ మిల్లులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూచించారు. తరలింపు కోసం లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు అతను కలెక్టర్ తో మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** శ్రీ శ్రీ చత్రపతి శివాజి మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మండలం లోని గూడెం గ్రామంలో శనివారం సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణకు పలువురు అరె క్షత్రియులు పాల్గొనగా గ్రామానికి చెందిన కుసుంబ బుచ్చయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు అరే క్షత్రియులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

## - అమ్మవారికి పెద్ద ఎత్తున బోనమెత్తిన ముదిరాజులు...





**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ సైదాపూర్:** ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను మండలం లోని దుద్దెనపల్లిలో ముదిరాజులు శనివారం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్చకులు కుర్జి శ్రీనివాస్ స్వామి, శ్రీహరిహర పీఠం వ్యవస్థాపకులు కుర్జి ఆదిశేష వర్ధనస్వామి ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి నవ కలశ స్థాపన, అభిషేక కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. భవిష్యత్తులో మరింత ఐక్యతగా ఉండి అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెసరి సంపత్, ఉపాధ్యక్షుడు గుల్ల రమేష్, కార్యదర్శి కుందేళ్ళ సమ్మయ్య,కుల పెద్ద మనిషి గుళ్ళ వెంకటయ్య,గుళ్ళ శ్రీనివాస్,పొన్నం వెంకటయ్య, రొయ్యల జనార్దన్, బొల్లి శ్రీనివాస్, నీల కృష్ణా, నీల శ్రీనివాస్,పర్శవేని విజయ్ కుమార్,బొల్లి నరేష్,బొల్లి సురేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# నేడే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ శంకరపట్నం:** శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో గుట్టపై వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం ఆదివారం(నేడు ) అంగరంగ వైభవంగా జరుగుతుందని మాజీ సర్పంచ్ చిమ్మి రాల శేష చార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న శకటోత్సవం బండ్లు తిరుగుట, 24న రాత్రి ,25 న ఉదయం గుడి చుట్టూ రథం తిరగడం, సాయంత్రం నాకబలి పుష్పయాగము స్వామివారి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు జాతర ముగుస్తుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర విజయవంతం చేయాలని శేషచారితో పాటు ఆలయ అర్చకులు చిమిరాల బాలాజీ ఆచార్యులు, శ్రీమన్నారాయణ ఆచార్యులు, శేషాచార్యులు, విజయకుమార్ ఆచార్యులు , భరత్ ఆచార్యులు కోరారు.

# కుట్టి శిక్షణ కేంద్రం ప్రారంబించిన డిపిఎం రవీందర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం లో శనివారం డి.ఆర్.డి.ఏ డిపిఎం రవీందర్ మహిళ సంఘాల సమక్షంలో మహిళ శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాలల్లో దుస్తులను టెండర్ల నుంచి వచ్చిన వారికే ఉపాధ్యాయులు దుస్తులు పంపిణీ చేసేవారన్నారు. ప్రభుత్వం నేరుగా డిఆర్‌డిఏ సంస్థకు అందజేసి, మండలాల్లో స్వశక్తి మహిళా సంఘాల మహిళలకు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం పాఠశాల దుస్తులు మహిళా సంఘాలకు అప్పగిస్తుందన్నారు.

ఐకెపి సిబ్బంది విద్యార్థుల దుస్తులను కుట్టించి ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డి ఆర్ డి ఏ సంస్థ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సుధాకర్, మండల సమైక్య అధ్యక్షురాలు అనిత, ఐకెపి సిబ్బంది సంపత్, అజీమ్, గ్రామ వివోలు శ్రీలత, లక్ష్మి, కట్టర్స్ వేణు, కొమురయ్య, మహిళా సభ్యురాలు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### - మండల ప్రత్యేక అధికారి రామానుజచారి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు ఈ నెల ఆకరి వరకు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి సముద్రాల రామానుజాచారి సూచించారు. శనివారం మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి మీద చర్చించారు .చీమలకుంటపల్లి పాఠశాలలో పనులు చాలా వేగంగా జరిగాయని అభినందించారు. మిగతా పాఠశాలలో కూడా ఈ నెల చివరి వరకు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. 25 శాతం నిధులను పనులు చేసే వారికీ త్వరితగతిన చెల్లించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి, గ్రామైక్య సంఘం అధ్యక్షులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తీగల శంకర్, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం లావణ్య, ఎఇపిఆర్ స్నేహ జ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామైక్య సంఘం అధ్యక్షులు, ఐకేపీ సిసిలు, సిఆర్పి, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## లోకదాలత్ సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏన్.ప్రేమలత




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** జూన్ 8న జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత సమావేశం నిర్వహించారు.లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించి కక్షిదారుల పరస్పర సమ్మతితో కేసులను పరిష్కరించాలని అన్నారు. కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పీఎస్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సగానికి పైగా కేసులను టార్గెట్ విధించి, వాటిని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని, రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని సూచించారు. అత్యధికంగా కేసులు పరిష్కరించి జిల్లాను మొదటి స్థానంలో నిలిపే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.
కేసుల పరిష్కారం కోసం ఎవరిపై ఒత్తిడి తీసుకురావద్దన్నారు. అలాగే జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తంగళ్లపల్లి:**పిడుగుపాటుతో మృతిచెందిన తంగళ్లపల్లి మండలం ఇందిరానగర్ గ్రామం( భరత్ నగర్) చెందిన రుద్రారపు చంద్రయ్య.. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన జిల్లెళ్ళ గ్రామానికి చెందిన బచ్చపల్లి నరసయ్య కుటుంబ సభ్యులను శనివారం మండల కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. రుద్రారపు చంద్రయ్య కుటుంబానికి ఐదు వేల రూపాయలు , బచ్చపల్లి నర్సయ్య కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టోనీ అందించారు. మరియు ప్రమాదవశాత్తూ మృతి చెందిన బాధిత కుటుంబాలకు తనవంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకొనే విదంగా హామీ ఇచ్చినట్లు టోనీ తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవడానికి సంబంధిత అధికారులతో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్‌లో చొరబడింది: యోగి ఆదిత్యనాథ్



లక్నో: వారసత్వ పన్నును ప్రవేశపెట్టాలన్న కాంగ్రెస్ ఆలోచనపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శనివారం విమర్శలు గుప్పించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్ పార్టీలో చొరబడినట్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నాసిక్ జిల్లాలోని మాలెగావ్ పట్టణంలో శనివారం ఒక ఎన్నికల ప్రచార సభలో యోగి ప్రసంగిస్తూ తమ పార్టీ కేవలం అధికారం కోసమే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, దేశాభివృద్ధే తమ పార్టీ లక్షమని చెప్పారు. ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం నిస్సందేహమని, బిజెపి, ఎన్‌డిఎ మిత్రపక్షాలు దేశానికి భద్రతను సమకూరుస్తాయని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి నాయకుడు కాని, విధానం కార్దార్శనికత కాని లేవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలా ఉందని యోగి ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లను ముస్లింలకు ధారాదత్తం చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. ఔరంగజేబు విధించిన జిజియా తరహాలో ఉందని, ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్‌లో చొరబడిందని యోగి విమర్శించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి ఎన్నికల్లో గెలవడం దేశాన్ని లూటీ చేయడానికి ఒక మార్గమని ఆయన ఆరోపించారు. బిజెపికి మాత్రం ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్‌ను తయారుచేయడమేనని ఆయన తెలిపారు. 2014 తర్వాత నుంచి ప్రపంచంలో భారత్ ప్రతిష్ట పెరిగిందని ఆయన చెప్పారు. 2014కి ముందు దేశ సరిహద్దులు అభద్రతతతో, ఉగ్రవాదుల చొరబాట్లు, పేలుళ్లతో దద్దరిల్లేవని యోగి చెప్పారు. 2014కి ముందు దేశంలో ప్రతి హిందు పండుగ ముందు అల్లర్లు జరగడం సర్వసాధారణంగా ఉండేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం 140 కోట్ల భారత ప్రజల మనోభావాలకు ప్రతిరూపమని ఆయన తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి రాకుండా శ్రీరాముడే చూసుకుంటాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడేవారంతా ఆ దేశానికి వెళ్లిపోయి ఆ దేశంలో భిక్షాటన చేసుకోవాలని యోగి పిలుపునిచ్చారు. ఆ దేశాన్ని కీర్తించే వారికి భారత్‌లో చోటు లేదని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లో తింటూ పాకిస్తాన్ భజన చేసేవారికి ఈ దేశంలో స్థానం లేదని ఆయన చెప్పారు. పాకిస్తాన్ మొత్తం జనాభా 25 కోట్లు అయితే మోడీ గత పదేళ్లలో భారత్‌లోని 25 కోట్ల మందిని పేదరికం ఉంచి బయటకు తెచ్చారని యోగి చెప్పారు. మౌలికర్యాలకు సంబంధించి మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విస్తారమైన హైవేలను నిర్మించారని ఆయన తెలిపారు.

## అందుకే నేను పోటీ చేయడం లేదు: ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో తాను పోటీ చేయకపోవడానికి గల కారణాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా వెల్లడించారు. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారం చేయడంపై దృష్టిని నిమగ్నం చేయాలన్న ఉద్దేశంతోనే తాను లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్నానని ఒక జాతీయ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు. తాను, రాహుల్ గాంధీ ఇద్దరం ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల బిజెపికి ప్రయోజనం చేకూరుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గత 15 రోజులుగా తాను రాయ్‌బరేలిలో ప్రచారం చేస్తున్నానని, రాయబరేలితో గాంధీ కుటుంబానికి చిరకాల బంధం ఉందని ఆమె తెలిపారు. దీంతో తాము ఇక్కడకు వచ్చి వారిని కలసి వారితో మాట్లాడతామని ప్రజలు కూడా ఆశిస్తారని, రిమోట్ కంట్రోల్‌తో ఎన్నికలను గెలవవడం సాధ్యం కాదని ప్రియాంక వ్యాఖ్యానించారు. కేరళలోని వయనాడ్‌తోపాటు ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తన తల్లి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా కొనసాగుతోంది. ఈ ఏడాది పారంభంలో రాయ్‌బరేలి నుంచి ఇక లోక్‌సభకు పోటీ చేయనని ప్రకటించిన సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. తాను, రాహుల్ గాంధీ ఇద్దరూ పోటీ చేస్తే తామిద్దరం ఆయా నియోజకవర్గాలకు ప్రచారం కోసం కనీసం చెరో 15 రోజులు కేటాయించాల్సి ఉంటుందని ప్రియాంక తెలిపారు. ఈ కారణంగానే తమలో ఒకరు దేశమంతటా ప్రచారం చేస్తే బాగుంటుందని భావించామని ఆమె వివరించారు. భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు ఆమె సూటిగా సమాధానం ఇవ్వలేదు. పార్లమెంట్ సభ్యురాలిని కావాలని లేదా ఎన్నికల్లో పోటీ చేయాలని నేను ఏనాడూ ఆలోచించలేదు. నాకు ఏ బాధ్యత అప్పగించినా పార్టీ కోసం పనిచేయాలని భావించాను. నేను ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తే అప్పుడు పోటీ చేస్తాను అని ఆమె జవాబిచ్చారు. ఓడిపోతానన్న భయంతోనే ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదంటూ బిజెపి చేస్తున్న ఆరోపణ గురించి ప్రశ్నించగా బిజెపి వ్యూహంతో తమ పార్టీ నడవడం లేదని ప్రియాంక వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన అమేథీ నుంచి రాహుల్ గాంధీ పారిపోయారంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ఆరోపణ గురించి ప్రశ్నించగా అమేథీ, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ వదులుకోదని ఆమె చెప్పారు. ఈ రెండు నియోజకవర్గాలతో కాంగ్రెస్ అనుబంధం చాలా భిన్నమైందని ఆమె పేర్కొన్నారు. ప్రధాని మోడీ గుజరాత్‌లోని వడోర నుంచి ఎందుకు పోటీ చేయడం లేదని ప్రియాంక ప్రశ్నించారు. ప్రధాని మోడీ భయపడుతున్నారా?2014 తర్వాత ఆయన ఎందుకు వడోదర నుంచి పోటీ చేయలేదు? గుజరాత్ నుంచి ఆయన పారిపోయారా? అని ప్రియాంక నిలదీశారు.

## ప్రజలను రెచ్చగొట్టడం మోడీకి అలవాటు: ఖర్గే



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ తన ఎన్నికల ప్రసంగాల ద్వారా ప్రజలను రెచ్చగొడుతూ సమాజాన్ని చీలుస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇండియా కూటమిలో భాగస్వాములైన ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, శివసేన(యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే తదితరులతో కలసి శనివారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ ప్రధాన మంత్రి ఈ విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగించలేదని చెప్పారు. ప్రజాస్వామ్యం గురించి పదేపదే మోడీ మాట్లాడుతారని, కాని ప్రజాస్వామ్య సిద్ధాంతాలను మాత్రం పాటించరని ఖర్గే విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్యంలో రామాలయాన్ని బుల్‌డోజర్లతో కాంగ్రెస్ కూల్చివేస్తుందని, 370వ అధికరణను పునరుద్ధరిస్తుందని ప్రధాని మోడీ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ తాము ఎవరిపైనా ఇప్పటివరకు బుల్‌డోజర్‌ను ఉపయోగించలేదని ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ ఎన్నడూ చేయని పనుల గురించి, ఆచరణలో సాధ్యం కాని విషయాల గురించి అసత్యాలు చెబుతూ ప్రజలను రెచ్చగొట్టడం మోడీకి అలవాటుగా మారిందని ఆయన చెప్పారు. 370వ అధికరణపై కాంగ్రెస్ వైఖరి గురించి విలేకరులు ప్రశ్నించగా తాను మోడీకి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, తమ మ్యానిఫెస్టోలో చేసిన వగ్దానాన్ని అమలు చేస్తామని ఆయన చెప్పారు. మోడీ ఎక్కడకు వెళ్లినా సమాజంలో చీలికలు తేవడానికి ప్రయత్నించే విధంగా ప్రసంగిస్తారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోగా అభివర్ణించిన మోడీ ఇప్పుడు మావోయిస్టు మ్యానిఫెస్టో అంటున్నారని ఖర్గే అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత జిఎస్‌టి స్థానంలో సింగిల్ రేట్ జిఎస్‌టిని అమలు చేస్తుందని ఖర్గే తెలిపారు. ఆహార భద్రతా చట్టాన్ని తాము ప్రవేశపెడితే ఉచిత రేషన్ పరఫరా చేస్తూ అంతా తన ఘనతేనని మోడీ చెప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మమతా బెనర్జీతో పొత్తు విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుందని, తమ పార్టీ పశ్చిమ బెంగాల్ పిసిసి అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి కాదని ఖర్గే స్పష్టం చేశారు. మమతా బెనర్జీపై తనకు నమ్మకం లేదని, ఆమె బిజెపి పట్ల మొగ్గు చూపవచ్చని అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తాను వెలుపలి నుంచి మద్దతిస్తానని మాత్రమే మమతా బెనర్జీ అన్నారని ఖర్గే గుర్తు చేశారు. గతంలో కూడా అటువంటివి జరిగాయని, కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన యుపిఎ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు వెలుపలి నుంచి మద్దతు ఇచ్చారని ఖర్గే గుర్తు చేశారు. అధిర్ రంజన్ వ్యాఖ్యలకు సంబంధించి ఏ విషయంపైనైనా తుది నిర్ణయం తీసుకోవలసింది పార్టీ అధిష్టానమేనని, ఆ నిర్ణయాలను పాటించని వారు ఎవరైనా బయటకు వెళ్లక తప్పదని ఖర్గే స్పష్టం చేశారు. కాగా..ఇండియా కూటమి ప్రచార సభలలో పాకిస్తాన్ జెండాలను బిజెపి ప్రదర్శిస్తూ ఉద్యోగాలు వంటి ప్రజలు ఎందుర్కొంటున్న అసలు సమస్యల నుంచి పక్కదారి పట్టిస్తోందని ఉద్ధవ్ థాక్రే విమర్శించారు. శరద్ పవార్ మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని అన్ని మత ప్రదేశాలను పరిరక్షించే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు.

## కాళేశ్వరంపై కీలక భేటీ....

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఏమేం సిఫారసులున్నాయి.. ప్రభుత్వం తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. శనివారం సాయంత్రం సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఆయన చర్చలు జరిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు కుంగిపోవటంతో, తాత్కాలికంగా చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై ఇటీవల ఎన్డీఎస్ఏ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలో ఉన్న ముఖ్యమైన అంశాలు, సిఫారసులన్నింటినీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. 2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలిందని, రిపేర్లు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేమని ఎన్డీఎస్ఏ అందులో స్పష్టం చేసింది. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ఈలోగా తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. రిపేర్లు చేయాలా.. ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా.. మరింత నష్టం జరగకుండా ఏమేం చర్యలు చేపట్టాలనేది ఇరిగేషన్ విభాగం అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. శనివారం నాటి కేబినేట్ భేటీ జరుగకపోవటంతో ఈ కీలకమైన అంశాలపై చర్చించలేకపోయామని చెప్పారు. త్వరలోనే మేడిగడ్డ, సుందిళ్ల, అక్కడి పంప్ హౌస్లను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రజ్వల్ కేసులో మౌనం వీడిన దేవెగౌడ



తన మనవడు, హసన ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలపై మాజీ ప్రధాని, జెడిఎస్ అధ్యక్షుడు హెచ్‌డి దేవెగౌడ శనివారం మొదటిసారి స్పందించారు. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న అందరిపైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కేసులో ఉన్నవారందిరపైన చర్యలు తీసుకోవాలని తన 91వ జన్మదినం సందర్భంగా ఒక ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కోరారు. వారి పేర్లను తాను ప్రస్తావించబోనని ఆయన అన్నారు. ప్రస్తుతం జర్మనీలో ఉన్నట్లు అనుమానిస్తున్న ప్రజ్వల్‌కు సంబంధించి వెల్లువెత్తుతున్న ఆరోపణలపై దేవెగౌడ స్పందించడం ఇదే మొదటిసారి. తన మనవడు ప్రజ్వల్ రేవణ్ణపైన కూడా చర్యలు ఉంటాయని దేవెగౌడ స్పష్టం చేశారు. అయితే ప్రజ్వల్ తండ్రి, తన పెద్ద కుమారుడైన రేవణ్ణకు సంబంధించి ఆయన పైన పెట్టిన కేసులు ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. రేవణ్ణకు బెయిల్ వచ్చిందని, మరో ఉత్తర్వు పెండింగ్‌లో ఉందని ఆయన తెలిపారు. ప్రజ్వల్ బాధితులలో ఒకరైన ఒక మహిళను కిడ్నాప్ చేశారన్న ఆరోపణలపై మాజీ మంత్రి రేవణ్ణను కర్నాటక పోలీసులు ఈ నెల మొదట్లో అరెస్టు చేయగా ఇటీవలే ఆయనకు బెయిల్ లభించింది.